క్లుప్తంగా

ప్రయాణికుల దాహార్తి తీరుస్తాం



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బోరు బావి తవ్వకం పనులను శనివారం స్థానిక బీఆర్ఎస్ నాయకుడు నీలుపటేల్ ప్రారంభించారు. బస్టాండ్‌లో తాగునీటి ఎద్దడి నివారణకు మండల పరిషత్ నిధులతో బోరు బావి తవ్వకం పనులు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు దాదరావు, బొల్లి గంగాధర్, రాములుసేట్,భానుగౌడ్ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని కరడ్‌పల్లి గ్రామంలో శనివారం గుడాడిరెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏలేటి సూర్యకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి సుభాష్‌రెడ్డి, కోశాధికారిగా ఏలేటి రాజిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నుకోబడిన సభ్యులను సన్మానం చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

కరడ్‌పల్లి రోడ్డును బాగు చేయించండి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండలంలోని కన్‌కల్-కరడ్‌పల్లి అధ్వానంగా తయారైన రోడ్డును బాగుచేయించాలని గ్రామాల ప్రయాణికులు అంటున్నారు. కన్‌కల్ గ్రామం నుంచి కరడ్‌పల్లి వరకు ఉన్నరోడ్డులో గంతలు ఏర్పడ్డాయి. కొన్నేళ్ల క్రితం వేసిన రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో రోడ్డు గుంతలమయంగా మారింది. ప్రతిరోజు ఈ రోడ్డుపై వెళ్లే ప్ర యాణికులు, రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

పరీక్షలంటే భయం వద్దు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో రామస్వామి అన్నారు. తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పదోతరగతి చదివే విద్యార్థులు తనకంటూ లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలన్నారు. టీవీలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సాయంత్రం అల్పాహారం కోసం విద్యార్థుల తల్లిదండ్రులు రూ. 17 వేలను విరాళంగా ఇచ్చారు.

జీపీ పాలనపై సమీక్ష

రాజంపేట : రాజంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు జీపీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు హాజరయ్యారు. అదేవిధంగా రాబోయే వేసవి కాలంలో నీటిఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు



భిక్కనూరు : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఫిర్యాదుల బాక్స్‌లను ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే భిక్కనూరు మండలం జంగంపల్లి, కాచాపూర్ గ్రామాల్లో బీజేపీ నేతలు ఫిర్యాదుల బాక్స్‌లను ఏర్పాటుచేశారు. ప్రతి పదిరోజులకొకసారి ఎమ్మెల్యే కేవీఆర్ వచ్చి ఫిర్యాదుల బాక్స్‌లను తెరిచి సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

గాంధారి(ఎల్లారెడ్డి) : వచ్చే వేసవిలో గ్రామాలు, తండాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సతీశ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన పంచాయితీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో సమీక్షించారు. పంచాయితీ శాఖ మంత్రి, కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్‌లో సూచించిన విషయాలను వివరించారు.

సదరం తిప్పలు..!

- మీ–సేవ కేంద్రాల వద్దే నిద్రించిన దివ్యాంగులు
- స్లాట్ బుకింగ్ కోసం రాత్రి నుంచి పడిగాపులు



గోపాల్‌పేటలోని మీసేవ కేంద్రం వద్ద స్లాట్ బుకింగ్ కోసం ఆధార్‌కార్డులను వరుసలో ఉంచిన దివ్యాంగులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : సదరం స్లాట్ బుకింగ్ కోసం దివ్యాంగులకు ప్రతిసారి తిప్పలు తప్పట్లేదు. సదరం సర్టిఫికెట్ పొందేందుకు ఈనెల 7,8వ తేదీల్లో కామారెడ్డిలోని ఆస్పత్రిలో వైద్యపరీక్షల నిమిత్తం స్లాట్ బుక్ చేసుకునేందుకు అధికారులు శనివారం సర్వర్ అందుబాటులోకి తెచ్చారు. కాగా సదరం స్లాట్ బుకింగ్ కోసం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులు నానా అవస్థలు పడ్డారు. స్లాట్ బుకింగ్‌కు సంబంధించిన సర్వర్ కేవలం 5–10నిమిషాలు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిసిన దివ్యాంగులు కొందరు శుక్రవారం రాత్రే మండలకేంద్రంలోని మీ–సేవ కేంద్రాల వద్దకు చేరుకొని అక్కడే నిద్రించారు. మరికొంతమంది శనివారం వేకువజామున మీ–సేవ కేంద్రాలకు చేరుకొని వారి ఆధార్‌కార్డులను అక్కడ వరుసలో ఉంచారు. కాగా శనివారం ఉదయం 11గంటల సమయంలో ఒపెన్ అయిన సర్వర్ కేవలం 10 నిమిషాల్లోనే స్లాట్‌లన్నీ పూర్తయ్యాయి. దీంతో స్లాట్ బుక్కింగ్ కోసం పదుల సంఖ్యలో దివ్యాంగులు తరలిరాగా మండలకేంద్రంలోని రెండు మీ–సేవ కేంద్రాల్లో కలిపి 5 స్లాట్‌లు మాత్రమే బుక్కయ్యాయి. స్లాట్లు దొరకక చాలామంది దివ్యాంగులు నిరాశతో వెనుదిరిగారు.

రామారెడ్డి (ఎల్లారెడ్డి) : మండలంలోని మీసేవల్లో సదరం స్లాట్ బుకింగ్ కోసం దివ్యాంగులు తెల్లవారుజాము నుంచే నుంచే క్యూలైన్లు కట్టాల్సి వస్తుంది. క్యూలైన్ కట్టిన సైట్ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే ఒక్కరిద్దరికి మాత్రమే స్లాట్ బుకింగ్ చేయగానే సైట్ బంద్ అవుతుందని మీసేవ నిర్వాహకులు చేప్తున్నారు. శనివారం రామారెడ్డిలోని మీసేవ దగ్గర దివ్యాంగులు పదుల సంఖ్యలో చలితో దుప్పట్లు కప్పుకొని క్యూలైన్‌లో వేచి ఉన్నారు. ఇలా సైట్ ఓపెన్ కాగానే నిమిషాల్లోనే స్లాట్లు పూర్తయిపోతుండడంతో దివ్యాంగులు ఆందోళన వ్యక్తం చేశారు.



రామారెడ్డిలో మీసేవ ఎదుట..



ఎల్లారెడ్డిలో మీసేవ కేంద్రం వద్ద..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో వికలాంగులు సదరం స్లాట్ కోసం ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఎల్లారెడ్డిలోని మీసేవ కేంద్రం వద్ద వేకువజాము వచ్చి ఆధార్ కార్డులను లైన్‌లో పెట్టారు. లైన్‌లో నిలబడే ఓపిక లేకపోవడంతో వచ్చిన వారు వారి ఆధార్‌కార్డులను లైన్‌లో పెట్టారు. సదరం క్యాంప్‌నకు సంబంధించిన స్లాట్‌లు దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వికలాంగులు తెలిపారు.

రాత్రే అచ్చి ఇక్కడే ఉన్నా..



సదరం స్లాట్ బుకింగ్ కోసం గోపాల్‌పేటలోని మీ–సేవ కేంద్రం వద్దకు శుక్రవారం రాత్రే అచ్చి పడుకున్న. సర్వర్ ఎక్కువసేపు ఉండడం లేదని రాత్రే రావాల్సి అచ్చింది. ఇంతకు ముందు చాలాసార్లు పొద్దున అస్తే స్లాట్ దొరకలేదు. అందుకే ఈసారి శుక్రవారం రాత్రే అచ్చిన.

– బక్క దేవయ్య, దివ్యాంగుడు, లింగంపల్లికలాన్

పొద్దుగాల్లనే వచ్చిన..



నేను ఇంతకుముందు చాలాసార్లు స్లాట్ బుకింగ్ కోసం అచ్చిన కాని నాకు స్లాట్ బుక్ కాలేదు. ఈ సారి స్లాట్ బుకింగ్ కోసం 15 కి.మీ దూరంలో ఉన్న మా ఊరి నుండి వేకువజామున 3గంటలకు మీ–సేవ కేంద్రానికి అచ్చిన. అయిన మస్తు మంది అచ్చింద్రు.

– నాయికోటి నర్సింలు, దివ్యాంగుడు, ఆత్మకూర్

ఉప సర్పంచులు అభినందనీయులు



ఉపసర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ

మాచారెడ్డి : సర్పంచులతో పాటు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలందించిన ఉప సర్పంచులు నిజంగా అభినందనీయులు మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు ఉప సర్పంచుల సేవలను కొనియాడారు. శనివారం ఎంపీడీవో సమావేశ హాలులో నిర్వహించిన ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించారని అన్నారు. తాను ఎంపీటీసీగా ఎన్నుకోబడి ఎంపీపీగా కొనసాగుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఎవరో ఒకరిద్దరు నాపై అసత్య ఆరోపణలు చేసినంత మాత్రాన చేసిన సేవ ఎక్కడికి పోదన్నారు. 33 మంది ఉప సర్పంచులకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. అనంతరం ఉప సర్పంచులు ఎంపీపీ నర్సింగరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి, ఎంపీడీవో బాలకృష్ణ ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

మాజీ సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం

నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని గోర్గల్, మాగి, బూర్గుల్ జీపీ మాజీ సర్పంచులు, పాలకర్గం సభ్యులు, స్పెషల్ అధికారులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్పంచులు ఐదేళ్ల పదవి కాలం పూర్తవడం, జీపీ ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టిన అధికారులను శాలువాలతో సత్కరించారు.

సీఐకి సన్మానం



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి సీఐగా బదిలీపై వచ్చిన రవీందర్‌నాయక్‌ను జెడ్పీటీసీ ఉషాగౌడ్ శనివారం ఘనంగా సన్మానించారు.ఎల్లారెడ్డి సీఐగా బాధ్యతలను స్వీకరించిన రవీందర్ నాయక్‌ను జెడ్పీటీసీతో పాటు పలువురు నాయకులు సన్మానించారు.కార్యక్రమంలో నాయకులు జైపాల్‌రెడ్డి తదితరులున్నారు.

ఎస్సై మహేశ్‌కు..



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌ను పలువురు నాయకులు శనివారం సన్మానించారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సైను వైస్ ఎంపీపీ నర్సింలు, బీజేపీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవులు, పరంధాములు, అఫీజ్, ఆటో యూనియన్ నాయకులు ముక్రమ్ అలీ తదితరులు సన్మానించారు.

విద్యాశాఖలో అవకతవకలను అరికట్టాలి



మాట్లాడుతున్న ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు

కామారెడ్డి టౌన్ : జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నాయకులు డీఈవో ఎస్ రాజుతో శనివారం వాగ్వాదానికి దిగారు. ఏసీజీఈ, డీఎస్‌వో, డీసీఈబీల కాలపరిమితి ముగిసినా వారినే మళ్లీ కొనసాగించడం దారుణమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంఈవో, కాంప్లెక్స్ హెచ్‌ఎంల వివరాలు జాబితాను ఇవ్వాలని కోరారు. అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని సంఘాల బాధ్యులు స్కూల్‌కు డుమ్మాలు కొడుతూ డీఈవో కార్యాలయంలో ఉంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, యాదయ్య, రాములు, దేవ్‌లా, ప్రభాకర్, శ్రీనివాస్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ప్రణవి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో పదవతరగతి చదువుతున్న ప్రణవి అనే విద్యార్థిని సోషల్ స్టడీస్ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. బాన్సువాడలో నిర్వహించిన జిల్లా స్థాయిలో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : రాష్ట్ర దళిత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రీతంను శనివారం గాంధీభవన్‌లో కలిసి సన్మానించినట్లు ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నాలుగు నియోజకవర్గాల్లో చురుకుగా పనిచేసిన వారికి ఎస్సీ విభాగం మండల అధ్యక్ష పదవులు ఇచ్చేలా చూడాలన్నారు. ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు కవీన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీస్



కామారెడ్డి టౌన్ : ఈనెల 16వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మె నోటీస్‌ను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ దేవేందర్‌కు అందజేశారు. కార్మికుల వేతనాల పెంపుతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని సమ్మె చేపడుతున్నట్లు సమ్మెకు అనుమతి ఇవ్వాలన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహబూబ్ అలీ ఉన్నారు.

షబ్బీర్‌అలీకి పలువురి సన్మానం





షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న ఎంప్లాయీస్ జేఏసీ, టీఎన్‌జీవో నాయకులు, దోమకొండ నాయకులు..

భిక్కనూరు : ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన షబ్బీర్ పదవీబాధ్యతల స్వీకార కార్యక్రమానికి భిక్కనూరు మండలం నుంచి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు శనివారం భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో ఎంపీపీ గాలిరెడ్డి, కాంగ్రెస్‌రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి, నేతలు కుంట లింగారెడ్డి, అంకం రాజు, బల్యాల సుదర్శన్, సుధాకర్‌రెడ్డి,ధర్మయ్య, మోహన్‌రెడ్డి, స్వామి, శ్రీనివాస్, నరేష్, మూర్తి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో..

కామారెడ్డి అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన షబ్బీర్‌అలీని శనివారం నిజామాబాద్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవో ఉమ్మడి జిల్లా సమన్వయకర్త అలుక కిషన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి ఇతర ప్రతినిధులు హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా షబ్బీర్ అలీని మర్యాద పూర్వకంగా కలిసినట్టు టీఎన్‌జీవో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి సాయిలు, కేంద్ర సంఘం కార్యదర్శి నాగరాజు, ప్రతినిధులు చక్రధర్, నారాయణరెడ్డి, పోచయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ కాంగ్రెస్ నాయకులు..

దోమకొండ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శనివారం బాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి షబ్బీర్‌అలీని దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు ఆయనను కలిశారు. జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, మండల యూత్ అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీజీఎల్ఏ–711 యూనియన్ క్యాలెండర్లను ప్రిన్సిపల్ హేమచందర్ శనివారం ఆవిష్కరించారు. తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసాచారి, అధ్యాపకులు రమేష్, రాములు, సాయిలు ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్..

కామారెడ్డి అర్బన్ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా క్యాలెండర్‌ను శనివారం దేవునిపల్లి శివదీక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, శివదీక్ష కమిటీ ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతి, నిట్టు నారాయణరావు తదితరులున్నారు.

భిక్కనూరు బీసీ సంక్షేమ సంఘం..

భిక్కనూరు : బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సరం క్యాలండర్‌ను భిక్కనూరు సీఐ తిరుపయ్య, ఎస్సై సాయికుమార్ శనివారం ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు అబిత్ అబ్దుల్, భిక్కనూరు మండల నేతలు పున్న గంగయ్య, పొన్నాల రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం క్యాలెండర్..

బీబీపేట: పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం పద్మశాలి సంఘం డివిజన్ ఇన్‌చార్జి తుమ్మ మచ్చేందర్ ఆధ్వర్యంలో బీబీపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. పద్మశాలి సంఘం సభ్యులు జమున, జాన్సి, లావణ్య, ఉషశ్రీ, అఖిల, సోమ, పద్మ, జ్యోతి, స్వర్ణ, శ్వేత, ఇందర తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

దేవునిపల్లి శివాలయంలో పూజలు



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో శివస్వాములకు శివభక్త కమిటీ ఆధ్వర్యంలో భిక్షను ఏర్పాటు చేశారు. ఆలయంలో అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. అన్నదానం చేశారు. శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతియాదవ్, చిన్నోళ్ల గోపాల్‌రావు తదితరులున్నారు.

ఆలయంలో భక్తుల సందడి

మద్నూర్(జుక్కల్) : మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం సందర్భంగా భక్తులతో సందడిగా మారింది. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు విజయ్, అరవింద్ మహరాజ్‌లు పూజలు చేశారు. అన్నదానం చేశారు. పల్లకీసేవ నిర్వహించారు.

నేడు నెమ్లికి పాదయాత్ర

మద్నూర్(జుక్కల్) : నేడు మద్నూర్ నుంచి నెమ్లి సాయిబాబా ఆలయానికి పాదయాత్ర ఉన్నట్లు మద్నూర్ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రకాశ్ చెప్పారు. ఆదివారం ఉదయం ఆరు గంటలకు సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

శివాలయంలో అభిషేకం

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి ము న్సిపల్ పరిధిలోని లింగాపూర్‌లోని వేంకటేశ్వర ఆలయ ఆవరణలో గల శివాలయంలో శనివారం శివస్వాములు అభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకుడు రవికాంత్ చారి ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో శివస్వాములు జమాల్‌పూర్ భుజంగ్‌రావు, పెద్దోళ్ల శశికాంత్‌రావు, చిన్నోళ్ల రజనీకాంత్, చిన్నోళ్ల రామక్రిష్ణా, నిట్టు శంకర్‌రావు, నిట్టు రాజు తదితరులున్నారు.

సరస్వతి ఆలయాన్ని దర్శించుకున్న విద్యార్థులు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇల్చిపూర్ శివారులో సరస్వతి ఆలయాన్ని శనివారం కామారెడ్డి పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు విద్యార్థినులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ, విజయ్ పాండె, ప్రమోద్ మిశ్రా పూజలు చేశారు. పాఠశాల హెచ్‌ఎం తిరుపతి టీచర్లు ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలపై ఏబీవీపీ దాడి



స్కూల్‌లోని గదులను సీజ్ చేస్తున్న ఎంఈవో

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ అనుమతి లేకుండా తరగతి గదులు నిర్వహిస్తూ విద్యార్థులను మోసం చేస్తోందని ఏబీవీపీ నాయకులు శనివారం స్కూల్‌పై దాడి చేశారు. అనుమతులు లేకుండా 8,9, 10 తరగతులు కొనసాగిస్తుండడంపై ప్రిన్సిపాల్ రవితేజతో వాగ్వాదానికి దిగారు. అనుమతి పత్రాలు చూపాలని డిమాండ్ చేయడంతో 8, 9, 10 తగతులకు అనుమతులు లేవని తేలడంతో నాయకులు ఆగ్రహంతో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. డీఈవోకు ఫిర్యాదు చేయడంతో ఎంఈవో ఎల్లయ్యను విచారణకు పంపారు. విచారణలో 8,9,10 తరగతులకు అనుమతులు లేవని తేలడంతో తరగతి గదులను సీజ్ చేశారు. అనుమతి లేని తరగతుల విద్యార్థులకు న్యాయం జరిగేలా చేస్తామని ఎంఈవో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రోహిత్, నాయకులు సంజయ్, అల్తాఫ్, రాకేశ్, భరత్, లిఖిత్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

బాలికను బడిలో చేర్పిన ఉపాధ్యాయులు

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్ మండల కేంద్రానికి చెందిన బడిబయటి బాలిక స్వరూపను శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్చుకున్నట్లు హెచ్‌ఎం మధుసూదన్ తెలిపారు. బాలిక తల్లి నర్సవ్వతో మాట్లాడి ఉన్నత చదువులు చదివిస్తామని పాఠశాలలో చేర్చుకున్నట్లు హెచ్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీ శంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

బాన్సువాడ రూరల్ : విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యాదాగౌడ్ అన్నారు. శనివారం ఆయన బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో దేశాయిపేట్ గ్రామంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా వాలింటీర్లతో కలిసి మొక్కలు నాటారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి

బాన్సువాడ రూరల్ : విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని జీపీ ప్రత్యేకాధికారి జైపాల్‌సింగ్ అన్నారు. శనివారం సంతోష్‌నగర్‌తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. హెచ్‌ఎం హీరాలాల్, ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

బాన్సువాడ రూరల్ : మండలంలోని ఇబ్రాహింపేట్, జక్కల్‌దాని తండా తదితర గ్రామాల్లో గ్రామస్తులు సర్పంచ్‌లు మాలెపు నారాయణరెడ్డి,సంగ్యానాయక్‌లతో ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

జీపీ కార్యదర్శిగా గంగాధర్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని గోలిలింగాల పంచాయతీ కార్యదర్శిగా శనివారం గంగాధర్ విధుల్లో చేరారు. ఇప్పటివరకు గోలిలింగాల పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన మహేష్ కుమార్‌గౌడ్ భిక్కనూర్ మండలానికి బదిలీపై వెళ్లారు.

మరుగుదొడ్లను వినియోగించాలి

బాన్సువాడ రూరల్ : గ్రామాల్లో లబ్దిదారులు నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లను వృథాగా ఉంచకుండా, వాటిని వినియోగించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గంగాధర్ అన్నారు. శనివారం ఆయన బాన్సువాడ ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కొల్లూర్, నాగారం గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలకు హాజరై మాట్లాడారు.

సరస్వతి శిశుమందిర్‌లో ఫుడ్ ఫెస్టివల్

బాన్సువాడ రూరల్ : మండల కేంద్రంలోని శ్రీసరస్వతి శిశుమందిరం పాఠశాలలో శనివారం ఫుడ్‌ఫెస్ట్ ఏర్పాటు చేశారు. 50మంది విద్యార్థులు సుమారు 30 రకాల ఆహార పదార్థాలను తయారు చేసుకుని వచ్చి స్టాల్స్‌లో విక్రయించారు. వాటిని అమ్మగా వచ్చిన డబ్బులను అనాథలకు ఖర్చు చేస్తామన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు



బీబీపేట : మండలంలోని కోనాపూర్ గ్రామంతో పాటు ఉప్పర్‌పల్లి, బీబీపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.